### c. సాధారణ పద్ధతులు

- వేరు కుళ్ళు వ్యాధి ఉన్నట్లు అనుమానం ఉన్నటువంటి వ్యవసాయ భూమిని ఎండకాలంలో లోతుగా దుక్కి దున్ని ఆరబెట్టడం వల్ల వ్యాధికారక సుక్ష్మజీవులను సమర్ధవంతంగా నాశనం చేయవచ్చును.
- నారుమొక్కలను రోగకారకాలులేని నారుమళ్ళలో పెంచడం ద్వారా వ్యాధి విస్తరణను అరికట్టవచ్చును.
- వ్యాధి సోకి చనిపోయినటువంటి మొక్కలను పూర్తిగా తొలగించి కాల్చివేయాలి.
- పశువుల లేదా సేంద్రీయ ఎరువులను తగిన మొతాదులో వాడి నేలలో సేంద్రీయ కర్బన మొతాదును పెంచాలి.
- ఎకారానికి 800 కిలోల వేపపిండిని/చెక్కను సంవత్సరానికి రెండు దఫాలలో వేయాలి.

### d. భౌతిక పద్ధతి

- నేల సౌరకరణం: నేలను ప్లాస్టిక్ కవరుతో కప్పిఉంచడం ద్వారా నేల వేడెక్కి అక్కడ ఉండే వ్యాధికారక సూక్ష్మజీవులు, కలుపు మొక్కలు, నెమటోడ్లు, కీటకాలను సమర్ధవంతంగా నిర్మూలించవచ్చును.



**అనుసరించవలసిన దశలు:** పొలమును 30 సెం.మీ లోతుగా దుక్కిదున్నడం ▸ నీటి పారుదల ▸ 0.04/0.06 యం యం పారదర్శక ప్లాస్టిక్ కవరుతో కప్పి ఉంచడం ▸ ప్లాస్టిక్ కవరు చివరి అంచులను మట్టి పెల్లలను ఉపయోగించి గట్టిగా కప్పి ఉంచడం ▸10-15 రోజుల పాటు ప్లాస్టిక్ కవరుతో కప్పి ఉంచాలి.

### e. వ్యాధి నిరోధక మల్బరీ వంగడాలు

- ప్రస్తుతం సాగు చేస్తున్న మల్బరీ రకాలలో జిళ మల్బరీ రకం మధ్యమ వేరు కుళ్ళు వ్యాధి నిరోధక శక్తి కలిగిన వంగడం.

### రాట్ ఫిక్స్ తయారీదారుల కోసం సంప్రదించవలసిన వివరాలు

1. **వేరి ఆగ్రో ప్రోడక్ట్స్:** ప్లాట్ సంఖ్య- 12, మెటగళ్ళి ఇండస్ట్రీయల్ ఏరియా, మైసూరు, 570016, కర్ణాటక. సెల్ నంబరు: 09482706193.
2. **కామత్ క్లోరోటెక్: (అఫీస్):** # 3వ వృత్తం, P. S లైన్, కాటన్ పేట్, బెంగళూరు, 560053, కర్ణాటక. సంప్రదించవలసిన సంఖ్యా: 09886255293, 080-41514958.

   **ఈ మెయిల్:** blr.kamatchloro@gmail.com

   **(పరిశ్రమ):** # 256, 257, 267, మరియు 268 3వ ఫాజ్, KIADB ఇండస్ట్రీయల్ ఏరియా, మాలూరు, కోలార్జిల్లా, 563160, కర్ణాటక.


వ్యాసకర్త లు:

అరుణ్ కుమార్ జి.యస్ , రఘునాథ్ యం.కె మరియు బాబు లాల్

తెలుగు అనువాదము: మల్లికార్జున. జి



**మరిన్నివివరాలకొరకుసంప్రదించండి:**
నిర్దేశకులు

కేంద్ర పట్టుపరిశోధన మరియు శిక్షణ సంస్థ (CSRTI)
కేంద్ర పట్టుమండలి, జౌళి మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వము, శ్రీరాంపుర
మైసూరు - 570008

0821-2362757, 2362406

www.csrtimys.res.in

csrtimys.csb@nic.in


# మల్బరీ వేరు కుళ్ళ వ్యాధి నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు










**కేంద్ర పట్టు పరిశోధన మరియు శిక్షణా సంస్థ,**
**కేంద్ర పట్టు మండలి, జౌళి మంత్రిత్వ శాఖ**
**భారత ప్రభుత్వము, శ్రీరాంపుర**
**మైసూరు - 570008**


Copies: 1000 February 2022 Design & Layout: J. Justin Kumar

మల్బరీ సాగులో వేరు కుళ్ళు వ్యాధి నేల నుండి సంక్రమించు అంటువ్యాధి మరియు మొక్కలను పూర్తిగా చంపివేయు లక్షణం కలది. ప్రధానంగా మే మరియు జూన్ నెలలో దీని ప్రభావం చాల తీవ్రంగా ఉంటుంది. వర్షాకాలం ముందు ఉండే దీర్ఘకాల పొడి వాతావరణం దీనికి అనుకూలం, అందువలన దీని నివారణ కొరకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది.

## వ్యాధి లక్షణాలు

- ఆకులు పసుపురంగులోకి మారడం, అకస్మాత్తుగా ఆకులు వడలిపోయి, ఎండిపోయి రాలిపోవడం వేరు కుళ్ళు వ్యాధి యొక్క ప్రారంభపు లక్షణాలు.
- మొక్కల యొక్క వేర్లు కుళ్లిపోవడం వలన మొక్కలను తేలికగా పెరికి తీయవచ్చు, వ్యాధి సోకిన వేర్లు గోధుమరంగులో ఉండి తరువాత బొగ్గును పోలిన నల్లని రంగులోకి మారుతాయి, అంతేకాకుండా మిగిలిన కాండం యొక్క కణజాలం బలహీనంగా మారుతుంది



## వ్యాధి నివారణకు తీసుకోవలసిన సమగ్ర పద్ధతులు మరియు ముందస్తు జాగ్రత్తలు

### a. రసాయనిక పద్ధతి

- మల్బరీ తోటలో పైన తెలిపినటువంటి లక్షణాలు కనిపిస్తే, అటువంటి మొక్కలను 30 సెం. మీ. ఎత్తులో కత్తిరించి మొక్క చుట్టూ 20 - 30 సెం. మీ. వెడల్పు విస్తీర్ణం గోతిని తయారుచేసుకోవాలి. 0 . 5 % రాట్ ఫిక్స్ ద్రావణాన్ని తయారు చేసుకొని దానిని మొక్క యొక్క కాండం మరియు మొక్క చుట్టూ పోసి, వెంటనే దానిని మట్టితో గట్టిగ కప్పివేయాలి.
- వ్యాధి సోకిన మొక్క పరిసరాలలో ఉన్న ఆరోగ్యవంతమైన మొక్కలకు కూడా ఇదే విధంగా చేయాలి.
- గతంలో వ్యాధి సోకిన మరియు వ్యాధి నుండి కోలుకున్న మొక్కలు గల ప్రాంతాలలో / మొక్కలకు 0 .5 % రాట్ ఫిక్స్ ద్రావణాన్ని (5 గ్రా / లీ నీటికి) పోయాలి.
- ఒకవేళ రాట్ ఫిక్స్ లభించని ఎడల 0 .2 % కార్బండజిం 12 % మరియు మాంకోజెబ్ ౬3 % మిశ్రమం గల సాఫ్ / కంపానియన్/ కాంబిప్లస్/ కగుయలలో లభించును. ఇది పురుగుమందు అంగళ్ళలో లభించును.













- ఏదైనా ఒక మందును రాట్ ఫిక్స్ ఉపయోగించు విధానంలో / పద్ధతిలో వీటిని కూడా ఉపయోగించవలెను. 10 రోజుల పాటు మల్బరీ తోటలోని ఆకును పట్టుపురుగులకు మేతగా ఉపయోగించరాదు.
- కొత్త తోటల కోసం: 0.1% బావిస్టిన్ (కార్బండజిం 50% డబ్ల్యూ పి) ద్రావణం లేదా 0.4% (4 గ్రా/లీ నీరు) రాట్ ఫిక్స్ ద్రావణంలో మల్బరీ మొక్కలను 30 నిమిషాల పాటు ముంచి ఉంచి తరువాత నాటాలి.
- మొక్కలను నాటువేసే గుంతలను 1 0 గ్రా డైథేన్ యం-45 (మాంకొజెబ్ 75% డబ్ల్యూ పి) చల్లి తరువాత మొక్కలను నాటాలి.

### b. జీవ నియంత్రణ పద్ధతి

- ట్రైకొడెర్మా హరిజియానం + సేంద్రీయ ఎరువు ఉపయోగించుట: ఒక కిలో ట్రైకొడెర్మా హరిజియానం ను 5 0 కిలోల పొడి చేసిన పశువుల ఎరువుతో కలిపి తగినంత నీటిని చిలకరించి తయారుచేసుకొవాలి.
- తయారుచేసిన మిశ్రమాన్ని కుప్పగా పోసి నీడలో ఉంచి గోనె సంచులతొగాని లేదా ఆకులతొగాని కప్పి ఉంచాలి. 4 రోజుల తరువాత కుప్పను మరల కలుపుకొని అవసరము అయితే నీటిని చల్లుకొవాలి.
- 8 రోజుల తరువాత ట్రై. హరిజినం మిశ్రమం వృద్ధిచెంది ఉంటుంది.
- తయారు అయిన మిశ్రమం ౧౦౦ మొక్కలకు సరిపొవును (500 గ్రా / మొక్క). మిశ్రమాన్ని 15 సెం.మీ లోతులో వేసి మట్టిని కప్పి నీరు పట్టాలి.



Copies: 1000 February 2022
Design & Layout: J. Justin Kumar